TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | గురువారం మే 21, 2026 | సంపుటి : 01 సంచిక : 112 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

# ప్రధానిపై రాహుల్ విమర్శలు..

## తిప్పికొట్టిన భాజపా..




- ఆర్థిక సంక్షోభ సమయంలో ప్రధాని విదేశీ పర్యటనలపై రాహుల్ గాంధీ విమర్శలు
- ఇటలీలో 'మెలోడి' చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని వ్యాఖ్యలు
- ఇది నాయకత్వం కాదు.. కేవలం జిమ్మిక్కు మాత్రమేనని ఆరోపణ
- మోదీ చెప్పే పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శ
- పశ్చిమాసియా సంక్షోభంతో గ్యాస్, ఇంధనం, ఎరువుల సరఫరాపై ఆందోళన
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన భాజపా నేత షెహజాద్ పూనావాలా
- పాక్ ప్రభావంతోనే రాహుల్ మాట్లాడుతున్నారని భాజపా ఆరోపణ

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం..

## పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలో 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- అత్యధికంగా ఏపీలో పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలో కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- తెలంగాణలో హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

2లో




| ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| పిడుగురాళ్ల (గుంటూరు) | 47.6°C |
| కంకిపాడు (కృష్ణా) | 46.1°C |
| నందనమారెళ్ల (మార్కాపురం) | 46.1°C |
| తణుకు (పశ్చిమ గోదావరి) | 46.0°C |

| తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| నిర్మల్ | 46.5°C |
| హనుమకొండ | 46.4°C |
| జగిత్యాల | 46.3°C |
| ఆదిలాబాద్ | 46.2°C |

**విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**
రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. జాగ్రత్తలు తప్పనిసరి.

- తగినంత నీరు తాగండి
- మధ్యాహ్నం పూట బయటకు వెళ్లవద్దు
- తల కప్పుకోవాలి, రక్షణగా ఉండాలి
- చెట్ల నీడలో ఉండండి



# సిఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఎఎస్‌లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు కలుసుకున్నారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మావేశంలో సంస్థ వైస్ చైర్మన్ శాంతి కుమారి,కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణిలు కూడా పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:

## డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు.

పేజి 2లో ▶



# డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

- సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక
- ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి
- ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్
- పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్

డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు.

# ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి



మేడిపల్లి: తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లోని శివగంగ ఆలయ కోనేరులో ప్రమాదవశాత్తు పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు బాలురు, ఒక బాలిక ఉన్నారు. మృతులను కొండాపూర్ గ్రామానికి చెందిన అడ్లగట్ల శేఖర్ కుమారుడు శరవింద్ శివ (7), శేఖర్ తోడల్లుడు రాజేంద్ర ప్రసాద్ కుమారుడు మన్విత్ సాయి (11), కుమార్తె మనస్విని (8)గా గుర్తించారు.

పేజి 2లో ▶



# విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

- భాజపాలో ప్రతి కార్యకర్త సుశిక్షితుడేనని బండి సంజయ్ వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తలకు భాజపాపై అపారమైన కమిట్‌మెంట్ ఉందన్నారు
- చనిపోయిన తర్వాత కూడా భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని వ్యాఖ్య
- తనపై ఇతర పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపణ

2లో

# గంగమాంబను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. కడపల్లెలోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు చేశారు.

పేజి 2లో ▶

# విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:



2లో

# మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి



2లో

# సంపాదకీయం

## కొత్త ప్రపంచానికి భారత్ ఇటలీ బాట

భారత్--ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు కీలక మలుపులో నిలిచిన తరుణమిది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా అవి రూపాంతరం చెందాయి.అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న ప్రస్తుత సందర్భంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదానప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన పరివర్తన నిర్వహణ, వ్యూహాత్మక సార్వభౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంలో మా ఉమ్మడి అవగాహనను రెండు దేశాల మధ్య సహకారం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దిశగా కొత్త పరస్పర పూరక బలాల ఏకీకరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్ల తయారీ నైపుణ్యంతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదేవిధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థికవృద్ధిని సాధిస్తోంది. దీంతోపాటు ఇంజనీరింగ్ ప్రతిభ--విస్తృతి, ఆవిష్కరణ--వ్యవస్థాపనావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రెండు దేశాలకుగల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేము నిర్దేశించుకున్నాం. ఇది మా పారిశ్రామిక బలాలను పరస్పరం బలోపేతం చేసుకునే విలువల వ్యవస్థను సంయుక్తంగా సృష్టిస్తుంది.ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య--భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. రక్షణ--ఏరోస్పేస్, కాలుష్య రహిత సాంకేతికతలు, యంత్రాలు, ఆటోమోటివ్ విడిభాగాలు, రసాయన--ఔషధ, జౌళి, వ్యవసాయ--ఆహార, పర్యాటకం సహా మరిన్ని రంగాలపై 'ఎఫ్‌టీఏ' దృష్టి సారిస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ--భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని చేరడంతో సరిపెట్టకుండా దాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష.'మేడ్ ఇన్ ఇటలీ' అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో భారత్ కోసం ఉత్పాదన దిశగా ఇటలీ వ్యాపార సంస్థలలో ఆసక్తి పెరుగుతోంది. మరోవైపు ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం.మా భాగస్వామ్యానికి సాంకేతిక ఆవిష్కరణలే పునాది. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యంగల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకిగల నవనవీన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం వ్యూహాత్మకంగా రూపొందుతుంది. రెండు దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం ఈ పరిణామశీలతకు ఇతోధికంగా తోడ్పడుతుంది. ఇక భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఇప్పటికే అనేక దేశాల్లో, ముఖ్యంగా వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో సానుకూల స్పందన లభిస్తోంది.కృత్రిమ మేధ రంగం.. మా రెండు దేశాలతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. ఈ ఆధునిక సాంకేతికత పురోగమనం బాధ్యతాయుతంగా, మానవాళి కేంద్రితంగా కొనసాగేలా చూడటంలో భారత్, ఇటలీ కృషి చేస్తున్నాయి. ఈ దృక్కోణంతో 'ఏఐ'ని సార్వజనీన ప్రగతికి.. ప్రత్యేకించి వర్ధమాన దేశాలకు ఒక శక్తిమంతమైన సాధనంగా మేం పరిగణిస్తున్నాం. సాంకేతికత పరిజ్ఞానాలను మానవాళి కేంద్రితంగా ఉంచేందుకు 'మానవ్' పేరిట భారత్ ఒక దార్శనిక విధానం అనుసరిస్తోంది. అదేవిధంగా మానవతావాద సంప్రదాయంలో పాదుకున్న మానవ--కేంద్రక 'అల్గర్--ఎథిక్స్'ను ప్రోత్సహించడంలో ఇటలీ ముందంజ వేసింది. ఈ రెండు దృక్కోణాలు ప్రాతిపదికగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సామాజిక సాధికారతను ఉత్తేజితం చేయాలన్నది మా భాగస్వామ్యం నిర్దేశించుకున్న లక్ష్యం. ఈ దిశగా భారత డిజిటల్ స్థాయిని, ఇటలీ నైతిక-- పారిశ్రామిక నైపుణ్యాన్ని మేళవిస్తూ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఔన్నత్యానికి సేవలందించేలా భరోసా ఇవ్వడమే మా విధానం.డిజిటల్ సహకారం, సామర్థ్య వికాసం, పటిష్ఠ సైబర్ మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాల ఆదానప్రదానం ద్వారా ప్రతి దేశం 'ఏఐ'ని తీర్చిదిద్దుకోవాలన్నది మా నిశ్చితాభిప్రాయం. తదనుగుణంగా ప్రయోజనం పొందగలిగే సార్వత్రిక, విశ్వసనీయ, సమాన అవకాశాలుగల డిజిటల్ ప్రపంచ సృష్టి మా ధ్యేయం. ఇటలీ జీ7 అధ్యక్షతకు, న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026' సత్ఫలితాలకు మూలం ఈ సంయుక్త దృక్పథమే. కృత్రిమ మేధను మానవాళి కోసం.. మానవ మేధ సృష్టించిన ఉపకరణంగా మాత్రమే భావించాలి. అంటే-- ఆధునిక సాంకేతికత వ్యక్తులకు స్థానభ్రంశం కలిగించదని లేదా వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని, ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలను తారుమారు చేయదని ప్రస్ఫుటం చేయడమే.అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికతలలో భారత్ ఇప్పటికే అద్భుత ప్రగతి సాధించింది. ఇప్పుడిక ఇటలీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నైపుణ్యం తోడ్పాటుతో సంయుక్త కార్యక్రమాలు చేపట్టడం సహా భావితరం సాంకేతిక పరిజ్ఞానాల రూపకల్పనకు గణనీయ అవకాశాలు అందివస్తాయి. ప్రపంచ దేశాల శ్రేయస్సుకు భరోసా లభించాలంటే జాతీయ భద్రత--స్థిరత్వం అత్యావశ్యకం. కాబట్టే రక్షణ--భద్రత, వ్యూహాత్మక సాంకేతికతలు వంటి రంగాల్లో సహకార బలోపేతానికి ఇటలీ, భారత్ సంకల్పించాయి. కీలక సముద్ర మార్గాల భద్రతకు భరోసాతోపాటు ఉగ్రవాదం, అంతర్జాతీయ నేర నెట్‌వర్క్‌లు, మాదకద్రవ్యాల దొంగ రవాణా, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి ముప్పులను ఎదుర్కొనగల సామర్థ్యాన్ని పటిష్ఠం చేయడంలో ఈ సహకారం దోహదం చేస్తుంది.మా భాగస్వామ్యానికి ఇంధన రంగం మరో మూలస్తంభం. వైవిధ్యభరిత ఇంధన వనరుల దిశగా ప్రపంచ ప్రస్థానంలో ఆవిష్కరణ, పెట్టుబడులు, సహకారం అత్యావశ్యకాలు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాల నుంచి హైడ్రోజన్ సాంకేతికతల దాకా.. స్మార్ట్ గ్రిడ్‌ల నుంచి పునరుత్థాన మౌలిక సదుపాయాల వరకూ భారత్ --ఇటలీ ఇప్పటికే సహకారం కొనసాగిస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతుల కూడలిగా మారడం కోసం భారత్ కృషి ఫలితంగా మా భాగస్వామ్యానికి అసాధారణ సామర్థ్యం సమకూరుతోంది. పునరుత్పాదక మౌలిక సదుపాయాల కల్పనలో ఇటలీకిగల అత్యాధునిక సాంకేతికతతోపాటు ఐరోపాకు ఇంధన ముఖద్వారంగా దాని వ్యూహాత్మక పాత్రకు ఇది సంపూర్ణంగా తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో భారత్ నేతృత్వాన ఏర్పడిన అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ), విపత్తు పునరుత్థాన మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ), అంతర్జాతీయ జీవఇంధన కూటమి (జీబీఏ) వంటి సంకీర్ణ సంస్థల కృషిలో ఇతర దేశాలతోపాటు మా సహకారం కూడా కీలకం.భౌతిక, డిజిటల్, మానవ అనుసంధానమే మా భాగస్వామ్యాన్ని మరింతగా పెనవేసిన సూత్రం. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలక కేంద్రాలైన ఇండో--పసిఫిక్, మధ్యధరా ప్రాంతాల నడిబొడ్డున భారత్, ఇటలీ ఉన్నాయి. కాబట్టి, ఈ ప్రాంతాలను వేర్వేరు పరిధులుగా కాకుండా అంతకంతకూ పరస్పర సంధానితం అవుతున్న ప్రదేశాలుగా పరిగణించాలి. వాస్తవానికి.. హిందూ మహాసముద్రాన్ని ఐరోపాతో ముడిపెట్టే వాణిజ్య, సాంకేతిక, ఇంధన, డేటా సహా సమాలోచనలకు కీలక మార్గమైన భారత--మధ్యధరా ప్రాంతం ఆవిర్భావానికి మా రెండు దేశాలే ప్రత్యక్ష సాక్షులు. సరిగ్గా ఈ పరస్పర సంధాన క్రమంలోనే మన స్నేహబంధం సహజ రీతిలో ఒక ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిఢవిల్లుతూ-- రెండు ఖండాలను కలిపి, కొత్త ప్రపంచ గమనానికి రూపుదిద్దుతుంది.ఈ పరిస్థితుల నడుమ ఆధునిక రవాణా, మౌలిక సదుపాయాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు, ఇంధన వ్యవస్థలు,

## విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం కోరారు.

సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భాజపా లో ప్రతిఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను చివరి కోరిక ఏంటని అడిగితే.. చనిపోయిన తర్వాత భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని చెప్పారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో సంజయ్ మాట్లాడారు.

బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా సంజయ్ స్పందిస్తూ.. "కేసీఆర్ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. ఫామ్‌హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది.. ఆ కుటుంబ పాలనను అంతం చేసింది మేమే. అందుకే మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారు. కన్నకొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా? విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా." అని బండి సంజయ్ అన్నారు.

## మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమై హైదరాబాద్‌లో కొనసాగుతున్న వివిధ కీలక ప్రాజెక్టులపై చర్చించినట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మూసీనది పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశంపై కీలక వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా.. మూసీనదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల మొత్తం వ్యయం రూ.3,975 కోట్లని పేర్కొన్నారు."నగరంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రజారవాణాపై చర్చించాం. హైదరాబాద్ మెట్రో రెండో దశ డీపీఆర్ అందిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఖట్టర్ చెప్పారు. మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు. కేంద్ర, రాష్ట్రాలు చెరో సగం ఖర్చుతో ముందుకెళ్లేందుకు సిద్ధం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండోదశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, దానిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతుందని ఖట్టర్ చెప్పారు. ఇక 39 ఎస్‌టీపీల ద్వారా రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని మనోహర్ లాల్ ఖట్టర్ స్పష్టం చేశారు. వారికి హైదరాబాద్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశా" అని కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 59 ఏళ్ల తర్వాత.. తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామ్యం కానుంది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పీ విశ్వనాథన్‌లు గురువారం మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరడం చరిత్రాత్మక ఘట్టమన్నారు.తమిళనాడులో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో (ూాంంవఎఎ్రీఎ జు్రీవఔఅశీఅం) డీఎంకే నేతృత్వంలోని కూటమి నుంచి పోటీ చేసిన కాంగ్రెస్.. ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ టీవీకేకు లభించకపోవడంతో.. తాము మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. డీఎంకే నుంచి బయటకు వచ్చి టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ... డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ౖ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్ట్మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ౖ÷ర్ డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి నగరంలో అడ్డగోలుగా ఫ్లెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫ్లెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## ప్రధానిపై రాహుల్ విమర్శలు..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఐరోపా దేశాల పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు నాయకత్వం అనిపించుకోవని..ఓ జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభం ఇలాగే కొనసాగితే దేశంలో గ్యాస్, ఎరువులు, ఇంధనాల సరఫరా పూర్తిగా ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో భాగంగా ఇటలీ వెళ్లిన మోదీ ఆ దేశ ప్రధాని మెలోనికి 'మెలోడి' చాక్లెట్లు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

పాక్ చేతిలో కీలుబొమ్మగా రాహుల్...

ప్రధానిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తిప్పికొట్టారు. ఆయన చేసే వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని..అక్కడి నేతలు చెప్పినట్లుగా ఆయన మాట్లాడతారని విమర్శించారు. ప్రధానిని అగౌరవపరచడం అతనికి అలవాటుగా మారిపోయిందన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ఏపీలోని పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలోని కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## 'చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్'..

## రోడ్డు పక్కన ఆగి తాటి ముంజలు తిని..

"కల్తీ లేదు.. కార్బైడ్ లేదు. పురుగు మందుల గోల లేదు. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్క ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులకు మించింది ఏముంటుంది!"అని చంద్రబాబు పేర్కొన్నారు. "తాజా తాటి ముంజలను రుచి చూశాం. చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్. కల్లుగీత కార్మికులతో కాసేపు మాట్లాడి వారి వృత్తి సమస్యలు, కుటుంబ పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు" అని భువనేశ్వరి తెలిపారు.

## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:



మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెట్టింపు చేసి రూ.20వేలు ఇస్తోందన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం మొత్తం రూ.262 కోట్లు వ్యయం చేస్తోందని... 1.30 లక్షల మంది మత్స్యకారులకు లబ్ధి జరుగుతోందని తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో 6,897 మంది లబ్ధిదారులకు రూ.13.79 కోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, తీరప్రాంతాల్లో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలోని 119 కిలోమీటర్ల కోస్తా తీరం పరిధిలో ఉన్న 23 ల్యాండింగ్ సెంటర్లు, 51 మత్స్యకార గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు.

## ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి

మొదటిపేజీ తరువాయి

కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన చిన్నారులు.. వారు మొక్కు తీర్చుకున్న సమయంలో కోనేరులో ఆడుతూ ప్రమాదవశాత్తు పడిపోయారు.

నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు గల్లంతు

మరోవైపు ఏపీలోని శ్రీకాకుళం జిల్లా పరిధిలోని నాగావళి నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. పెద్దగనగళ్లవానిపేట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. శ్రీకాకుళం గుడివీధికి చెందిన ముగ్గురు పదోతరగతి విద్యార్థులు స్నానానికి వెళ్లారు. వీరిలో సాయితారక్ (15), లీలా కృష్ణ (15) గల్లంతు కాగా.. మణికంఠ క్షేమంగా బయటపడ్డాడు.

## లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ గారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన బంధుమిత్రులు...

**హనుమకొండ జిల్లా మే 20 న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో అనునిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న పేరు పొందిన లావుడియా పల్లవి రాజు నాయక్ లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కొనసాగుతున్న మీ దాంపత్య జీవితం ఎల్లప్పుడూ ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీరు ఇద్దరూ ఇలాగే ప్రేమాభిమానాలతో, పరస్పర గౌరవంతో, కుటుంబ సంతోషాలతో చిరకాలం కలిసి ఉండాలని దేవుడిని ఆశీస్సులు ఉండాలని


సమాజ సేవలో, జర్నలిజం రంగంలో మీరు అందిస్తున్న సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని, మీ కుటుంబం సుఖశాంతులతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ బంధుమిత్రులు అందరూ కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఐశ్వర్య దించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ తాజా కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, పోరిక సుజాత గులాబ్ సింగ్, వనిత రవి నాథ్, బద్రి లచ్చి రామ్ నాయక్, లత వెంకటేష్ , భారతి చంద్రశేఖర్, శంకర్ నాయక్, దేవ్ సింగ్



నాయక్, పర్తి నాయక్,మధు నాయక్, విమలజట్ మాల్, నారాయణ సింగ్, ధరమ్ సింగ్, జుమ్మలాల్, సర్దార్ సింగ్, మంజీ నాయక్, హేమా నాయక్, గోవర్ధన్ నాయక్, భూక్య మౌనిక మురళి నాయక్, మానస రవి నాయక్, రాణి సంతోష్, కృష్ణవేణి విఠల్ కుమార్, యామిని బాయి,పద్మ, బినీత, భారతి, వసంత, అనిత, వనిత, వసంత, విజయ, బాలు రాధిక, శ్వేతా చిట్టి, అరుణ, సునీత, సునీత మోహన్, బాలమణి రాజేందర్, ఝాన్సీ యాకూబ్, రజిత రవీందర్, అజ్మీర వెంకటేష్, బిల్డర్ రాజు నాయక్ రాధ, రాజేశ్వరి, విజయ్ రాజేశ్వరి, రజిత కిరణ్, భవాని కిషోర్, కమల









రమేష్, అనిషా పాపా, ప్రమోద్ నాయక్, విమల, వసంత, వెంకట్, రఘు, దీపిక రాజేష్, కళ్యాణ్,ధన్ రాజ్ నాథ్, ధరణి, శ్రీజ, సుమ శ్రీ, జయశ్రీ, జీవన శ్రీ, సేవాగ్,హాసిని, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, మొదలైన బంధుమిత్రులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన ప్రతి ఒక్కరికి మీడియా మిత్రులకు ప్రజా నాయకులకు బంధుమిత్రులకు సింగర్లకు రాజకీయ నాయకులకు వివిధ కుల సంఘాల నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతులు

## కీసరగుట్ట అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ మను చౌదరి

- **కీసరగుట్టలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ**
- **పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో జిల్లా అధికారులు, కళాకారులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసరగుట్ట మే 20**

పురాణాలకు చరిత్రగా, ఆధ్యాత్మికతకు నిలయంగా, సాంస్కృతికతకు కేంద్రంగా పేరుగాంచిన ప్రాచీన శివక్షేత్రం కీసరగుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో చారిత్రక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో హెరిటేజ్ వాక్‌లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా, జిల్లాలోని ప్రముఖ పర్యాటక క్షేత్రమైన కీసరగుట్టను పర్యాటక శాఖ ఎంపిక చేసింది.

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నంది విగ్రహం వద్ద ప్రారంభమైన హెరిటేజ్ వాక్ ఆలయం పైభాగం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓ జిల్లా పర్యాటక అధికారి (ఇంచార్జ్) ఐ. విజయ కుమారి, ఎల్డీఎం శివప్రసాద్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక



పాల్గొన్నారు.

అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కోలాటం కళాకారులు, సైక్లింగ్ మరియు క్రీడలకు చెందిన విద్యార్థులు, స్థానిక యువత, ఆలయ పురోహితులు, ఉపాధ్యాయులు, ఎంపీఓలు, స్పోర్ట్స్ బీపీటీలు, ప్రజాప్రతినిధులతో కలిపి సుమారు 150 మంది హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. అనంతరం కీసరగుట్ట ఆలయ కమిటీ ఛైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేదమంత్రోచ్చరణల మధ్య పండితులు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరుగుతాయని, దేశవ్యాప్తంగా భక్తులు స్వామివారి దర్శనం కోసం ఇక్కడికి తరలివస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జిల్లా యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి బ్రహ్మోత్సవంలో గతంతో పోలిస్తే కొత్తగా ఏదో ఒక మెరుగుదల కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

దేశ, విదేశాల్లో కీసరగుట్టపై భక్తిభావం కలిగిన దాతలు



అనేకమంది ఉన్నారని, వారి విరాళాలతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ప్రభుత్వం మరియు దాతల సహకారంతో మరిన్ని నిధులు సమీకరించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు టెంపుల్ ఈవో సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, కీసరగుట్ట ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతమని, ఈ ప్రాంత విశిష్టతను ఎండోమెంట్ శాఖ ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. కీసరగుట్ట అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి, మే 20,మన మహతి న్యూస్**

:హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపినఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల



అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు.

ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధపరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్రపరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు.

ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు.

డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉత్తమ కలెక్టర్ గా ఎంపికైన నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా..**

దేశంలో ఉత్తమ కలెక్టర్ గా మన ప్రాంత వాసి ఐఏఎస్ నారాయణరెడ్డి ఎంపిక కావడం పట్ల సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ తో పాటు విద్యావేత్త క్రాంతి కుమార్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇండియా ప్రఖ్యాత రేటింగ్ పత్రిక ఫేమ్ ఇండియా దేశవ్యాప్తంగా నిర్వహించిన బెస్ట్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 2026 సర్వేలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన వందమంది కలెక్టర్ల జాబితాలో తెలంగాణకు చెందిన ముగ్గురు కలెక్టర్ లు ఎంపిక అయ్యారని వీరిలో నారాయణపేట జిల్లాకు చెందిన మన మక్తల్ నియోజక వర్గానికి చెందిన నర్వ మండలం శ్రీపురం గ్రామ వాస్తవ్యులు మన ప్రాంతవాసి అయిన ఐఏఎస్



నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి చోటు దక్కడం హర్షనీయమన్నారు. పాలన విభాగంలో తమదైన ముద్ర వేస్తూ ప్రజాసేవలో అత్యుత్తమ కలెక్టర్ గా జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఒక సాదాసీదా గ్రామీణ నేపథ్యం నుంచి కఠిన శ్రమతో సివిల్స్ సాధించడమే కాకుండా నేడు దేశంలోని బెస్ట్ కలెక్టర్ గా గుర్తింపు తెచ్చుకోవడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కలెక్టర్లను గుర్తించి గౌరవించడమే. లక్ష్యంగా సర్వే నిర్వహిస్తున్న ప్రఖ్యాత రేటింగ్ పత్రిక ఫేమ్ ఇండియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటానంటూ వీడియో పంపి అదృశ్యమైన వ్యక్తి

- **అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటానంటూ వాట్సాప్ వీడియో పంపిన దినేష్ ఇంట్లో మొబైల్ ఫోన్ మాత్రమే లభించగా, వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్**

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటానంటూ వాట్సాప్ వీడియో సందేశం పంపిన వ్యక్తి అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు భోనగిరి భాస్కర్ తన సోదరి బి. స్వప్న 2018లో ఖ్మతి దినేష్ (43), నందమూరి నగర్, అంబేద్కర్ నగర్ నివాసిని వివాహం చేసుకుందని తెలిపారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అనంతరం 2021లో ప్రసవ సమయంలో స్వప్న మృతి చెందింది. అప్పటి నుంచి దినేష్ తన కుమారుడితో జవహర్‌నగర్‌లో నివసిస్తుండగా, కుమార్తె ఫిర్యాదుదారు కుటుంబంతో ఉంటోంది. తేదీ 20-05-2026 ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో దినేష్ నుంచి వాట్సాప్ వీడియో సందేశం వచ్చి, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నట్లు తెలిపినట్లు భాస్కర్ పేర్కొన్నారు. వెంటనే దినేష్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినట్లు తెలిపారు.

ఆందోళన చెందిన భాస్కర్ నందమూరి నగర్‌లోని దినేష్ ఇంటికి వెళ్లి చూడగా, ఇంటి తలుపు బయట నుంచి లాక్ చేసి ఉండటంతో అనుమానం వచ్చి తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లారు. అక్కడ దినేష్ మొబైల్ ఫోన్ మాత్రమే కనిపించగా, ఆయన ఆచూకీ లభించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికినా సమాచారం దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దినేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బాలాజీ నగర్‌లో విషాదం.. పాము కాటుతో మహిళ మృతి

- **నిద్రలో ఉండగా ఎడమ చేతి వేళ్లకు పాము కాటు.. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ కన్నుమూత**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 20**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలాజీ నగర్ పద్మశాలి కాలనీలో పాము కాటుతో ఓ మహిళ మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది.

ఫిర్యాదుదారు శ్రీ సద్దాం హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం, ఆయన తన భార్య శ్రీమతి మారియా ఖాతూన్ (29) మరియు ముగ్గురు కుమార్తెలతో కలిసి పద్మశాలి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 18వ తేదీ రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులంతా ఇంట్లో నిద్రించారు. వేడి ఎక్కువగా ఉండటంతో ప్రధాన ద్వారం తెరిచి కూలర్ ఆన్ చేసి నిద్రించినట్లు తెలిపారు.

19వ తేదీ ఉదయం సుమారు 5 గంటల సమయంలో మారియా ఖాతూన్ తన ఎడమ చేతి వేళ్లను పాము కాటేసిందని అరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే పిల్లలను సురక్షిత ప్రాంతానికి పంపించి, గదిలో ఉన్న పామును కర్రతో కొట్టి చంపినట్లు చెప్పారు. అనంతరం బాధితురాలికి ప్రథమ చికిత్స చేసి ముందుగా మీనాక్షి హాస్పిటల్‌కు, అక్కడి నుంచి బాలాజీ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు 108 అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మారియా ఖాతూన్ 20.05.2026 ఉదయం సుమారు 8:31 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 16వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ మున్సిపాలిటీ 16 వ వార్డులో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు డ్రైనేజీ పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని, తాజాగా డ్రైనేజీ పనులను సైతం ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శాలం, నాయకులు అల్కూరి రవికుమార్, వల్లంపల్లి మధు, శ్రీనివాస్ , ప్రణయ్ , దామరగిద్ద రాము , దీపక్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో మెడికల్ షాపుల బంద్

- రోడ్లపై తిరుగుతూ షాపులు మూయించిన అసోసియేషన్
- మందుల కోసం ప్రజల ఇబ్బందులు

**సంగారెడ్డి, మే 20,**
**మన మహతి న్యూస్ :**

సంగారెడ్డి జిల్లాలో బుధవారం మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. జిల్లా కేంద్రం సంగారెడ్డి సహా డివిజన్, మండల, గ్రామ కేంద్రాల్లో మందుల దుకాణాలు మూతపడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర మందుల కోసం పలువురు రోగులు, వారి కుటుంబ సభ్యులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్ర, జాతీయ కమిటీల పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ బంద్ చేపట్టారు. తెల్లవారుజాము నుంచే అసోసియేషన్ నాయకులు రోడ్లపై తిరుగుతూ మెడికల్ షాపులను మూయించారు. జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తమ



డిమాండ్లకు మద్దతుగా నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో మందుల విక్రయాలు చేయడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ సరఫరా కారణంగా అనేక అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

కరోనా మహమ్మారి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మెడికల్ షాపులు కీలక సేవలు అందించాయని నాయకులు గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి రాత్రింబవళ్లు ప్రజలకు



అవసరమైన మందులు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్న మెడికల్ షాపులను ప్రభుత్వం రక్షించాలని, తమ డిమాండ్లను వెంటనే ఆమోదించాలని సంఘ ప్రతినిధులు కోరారు. బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈర్ణకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, కృష్ణ జ్ఞానేశ్వర్, పట్టణ కార్యదర్శి శశికాంత్, పట్టణ కోశాధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అద్రాస్పల్లి గ్రామంలో సామరస్య సమావేశం నిర్వహణ

- ఇరువర్గాల పెద్దలు, అధికారులు, ప్రజల సమక్షంలో సామరస్య ఒప్పందం
- ఆలయ ప్రవేశం, ఉత్సవాల్లో ఎలాంటి వివక్ష ఉండకూడదని ఏకగ్రీవ నిర్ణయం
- గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించాలని పిలుపు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అద్రాస్పల్లి మే 20**



మేడ్చల్ జిల్లా అద్రాస్పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన శ్రీరామ నవమి కల్యాణ కార్యక్రమంలో కొందరు దళితులకు అవమానం జరిగిందనే ఫిర్యాదు మేరకు, 20-05-2026 తేదీన ముందస్తు సమాచారం ఆధారంగా గ్రామంలోని రామాలయంలో విచారణ నిర్వహించారు.

ఈ విచారణలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్, బిట్ల వెంకటేశ్వర్లు, ధనరాజ్ నాయక్, పాకాల అశోక్, రామ్మోహన్, పురపాలక సంఘ చైర్మన్ జాము రవి, స్థానిక కౌన్సిలర్లు పులి ప్రభాకర్, అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నాగేశ్వరాచారి, డీఎస్‌సీడీఓ జి. వినోద్ కుమార్,



జవహర్‌నగర్ ఏసీపీ, తహసీల్దార్, శామీర్‌పేట్ సీఐ, ఏఎస్‌సీడీఓ మేడ్చల్‌తో పాటు ఇరు వర్గాల కుల పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. హాజరైన అందరి సమక్షంలో గ్రామంలో ఇకముందు జరిగే అన్ని పండుగలు, ఉత్సవాలు సంప్రదాయ పద్ధతిలో పరస్పర భావంతో నిర్వహించాలని, ఆలయ ప్రవేశం లేదా ఉత్సవాల సందర్భంగా ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు.

అలాగే ఇటీవల ముగ్గురిపై నమోదు చేసిన అట్రాసిటీ కేసులను కూడా వెనక్కు తీసుకోవాలని ఇరువర్గాలు సంయుక్తంగా అంగీకరించి సంతకాలు చేసినట్లు సమాచారం.

# ఎండలు, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక కిట్ల అందజేత.

- విధి నిర్వహణలో అప్రమత్తతతో ప్రజల భద్రతకు కట్టుబడి ఉండాలని సూచనాలు.
- జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణమే సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీసుల ప్రధాన బాధ్యత.

**సంగారెడ్డి, మే 20,**
**మన మహతి న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఎండలు, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు, విధి నిర్వహణలో ఉపయోగపడే మొత్తం 9 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్లను జిల్లా ఎస్పీ



పరితోష్ పంకజ్, ఐపిఎస్., సిబ్బందికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రాకపోకలు సజావుగా సాగేందుకు ఎండలు, వర్షాలను లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం, భద్రత మా బాధ్యత అని, ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించేందుకు ఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం




సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఇటువంటి చర్యలు ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

ట్రాఫిక్ సిబ్బందికి అందజేసిన కిట్లలో క్యాప్, కూలింగ్ గ్లాసెస్, రిఫ్లెక్టివ్ జాకెట్లు -- 2, రెయిన్ కోట్లు, వాటర్ బాటిల్, లైటింగ్ బ్యాటన్, షోల్డర్ లైట్‌తో కూడిన బ్యాగ్ తదితర సామగ్రి ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్ ప్రవీణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిప్పు కణికలతో లోతువాగు పంచాయతీలో ఇల్లు దగ్ధం

- సుమారు 5 లక్షల మేర ఆస్తి నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ వినతి

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లోతు వాగు గ్రామపంచాయతీ మాదిగ ప్రోలు గ్రామంలో స్థానిక రైతు పొలంలో నిప్పు పెట్టగా నిప్పు రవ్వలు ఎగిరి వచ్చి గ్రామంలో ఇంటిపై పడటంతో అశోక్ నగర్ గ్రామపంచాయతీ వర్కర్‌గా పని చేస్తున్న పాయం సతీష్ అనే యువకుడి ఇల్లు మొత్తం కాలిపోయింది. సుమారు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది, 100 బస్తాల ధాన్యం, మూడు వ్యవసాయం మోటర్లు, ఒక గ్లామర్ బైకు, ఇంట్లోని వస్త్రాలు సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయాయి. విషయం తెలుసుకున్న లోతువాగు సర్పంచ్, ఉప సర్పంచ్ వెంటనే అక్కడికి చేరుకొని చుట్టుపక్కల నివాసాలకు మంటలు అంటుకోకుండా పంచాయితీ ట్యాంకర్




తో నీటిని కొట్టి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై సర్పంచ్ ఈసం కళ్యాణి లక్ష్మీదేవి పల్లి ఎమ్మార్వో కు ఎస్ఐ కు సమాచారం అందించి బాధితులకు ప్రభుత్వ నుంచి సహాయం అందే విధంగా చూడాలని కోరారు.

# మక్తల్. లో ఒండ్రు మట్టి తవ్వకాలకు అనుమతి లేదు అధికారులు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ పెద్ద చెరువు నుంచి ఇటుక బట్టీలకు ఒండ్రు మట్టి అక్రమ తరలింపును ఆపాలని ప్రజాసంఘాలు బుధవారం తహశీల్దార్కు వినతిపత్రం ఇచ్చాయి. దీనిపై తహశీల్దార్ సతీశ్, ఇరిగేషన్ ఈఈ కేతన్ కుమార్ స్పందిస్తూ.. ఇకపై ఎవరికీ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని, ఇటుక బట్టీల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం.కలెక్టర్



**మన మహతి న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం గురుకుల జూనియర్ కళాశాలలో జిల్లా వార్షిక విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పారు. సమావేశంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఏఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృత్యుని కుటుంబాన్ని పరామర్శించిన మోహారం( పీర్ల పండుగ) గ్రూపు సభ్యులు

వెల్దండ మండల పరిధిలోని చేర్యాకర్ గ్రామానికి చెందిన బుర్ర లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు,విషయాన్ని తెలుసుకున్న మొహరం( పీర్ల పండుగ )గ్రూప్ సభ్యులు బుధవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యం పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కనిపించారు అనంతరం కుటుంబ సభ్యులకు 10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి షకీల్,ఎండి మహబూబ్ పాషా(ఎండి కైలాబ్),ఎండి అల్లిలుద్దీన్,కేశమోని లాలయ్య,మల్కేడి భాష,రౌతు తిరుపతయ్య,గొడుగు రమేష్, ఎండి అఫ్జల్,పురుగుల రమేష్,కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆలయ నిర్మాణానికి కానుగుల జోగయ్య కన్యాకుమారి రూ, 1లక్షల విరాళం అందజేత

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కానుగుల జోగయ్య కన్యాకుమారి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ,1 లక్షల విరాళాన్ని ఆలయం కమిటీ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ గుడ్డేటి ప్రభాకర్ దామోదర్ రెడ్డి శ్రీదేవి సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ వార్డు నెంబర్ సభ్యులు జంగిలి ఆనంద్ శేఖర్ పిల్లి దేవేందర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్ బిట్టి సైదులు టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**---పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్.వారితో పాటు బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు పిట్టల అశోక్,బీబీనగర్ మండల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,కొలను దేవేందర్ రెడ్డి,దేవరకొండ శ్రీనివాస్,నరేందర్ నాయక్,జక్కి నాగేష్,లోకదాస్ ఉప్పలయ్య,టంటం గణేష్,తులసి అజయ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# ప్రజా ప్రభుత్వం భూములలో అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించిన సామాజిక వేత మెహర్ బాబాపై

- కేసులు బనాయిస్తున్న పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు!
- నిరాహార దీక్ష చేపడితే అక్రమాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయం!
- అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు ఉంటాయామో!
- అన్న భయంతో అధికారులు నాయకులు చేస్తున్న పన్నాగం!
- నాది ఈ ప్రాంతం కాదని తప్పుడు కథనాలను అల్లుతున్న!
- పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు!
- మీకు చేతనైతే కలెక్టర్ వారిని
- ఆ సైట్ మీదకు తీసుకురండి!
- కలెక్టర్ వారు ఈ స్థలము ప్రజలది కాదు ఈ గుడి నిర్మాణం చేసుకోవచ్చు అని!
- నిర్ధారణ తెలిపితే మీ పట్టణ



తెలుగుదేశం పార్టీ నాయకులు!
- ఆ స్థలములో భవనాలను కట్టుకోండి!
- నాకు అభ్యంతరము లేదు నేను మీకు అడ్డు రాను!
- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత - మెహర్ బాబా!

మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,మే.21

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తిరువూరు నగర పంచాయతీ తంగెళ్ల బీడు నందు గత ప్రభుత్వాలు ఆ ఏరియా ప్రజల కోసం ఆ ప్రజల పిల్లల సౌకర్యాల కోసం ఒక కామన సైట్ ను కేటాయిస్తే ఆ కామన సైట్ ను వారి స్వలాభాల కోసం అక్రమంగా గుడి నిర్మాణం జరుపుతూ ఉంటే అధికారులకు ఫిర్యాదు చేస్తే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ తప్పుడు నివేదిక ఇచ్చి నాయకులకు సపోర్ట్ చేస్తున్న అధికారులు.

తెలుగుదేశం పార్టీ నాయకుల అక్రమ కట్టడాలకు




సహకరిస్తున్న అధికారులపై పై ఉన్న త అధికారులకు తెలిసేలా నిరాహార దీక్ష చేస్తాను అని తెలుపగానే అసలు విషయం ఎక్కడ బయటపడుతుందో అని భయంతో సామాజిక వేత మెహర్ బాబా పై తప్పుడు కేసులు బనాయిస్తున్న తెలుగుదేశం పార్టీ కొందరు నాయకులు.

గుడి పేరుతో ఎవరు ఆర్థిక సహాయాలు ఆశిస్తున్నారో ప్రజలకు తెలుసు!హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నారు అని తప్పుడు ఆరోపణలు చేస్తున్న నాయకులు! మీకు చేతనైతే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారిని ఆ నిర్మాణం వద్దకు తీసుకురండి కలెక్టర్ వారు ఈ గుడి కట్టొచ్చు ఇది ప్రజల భూమి కాదు అని పైవనుత అధికారి కలెక్టర్ వారు నిర్ధారించి చెబితే నిరూపిస్తే ఆ స్థలములో గుడే కాదు మీ తెలుగుదేశం పార్టీ నాయకులు భవనాలను కట్టుకున్న నాకు అభ్యంతరం లేదు నేను అడ్డు రాను అని తెలిపిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత మెహర్ బాబా. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని మరో తప్పుడు కథనాలు తెలుపుతున్న నాయకులు!నేను పుట్టింది పోలిశెట్టి పాడైన గత 30.సంవత్సరాల నుండి ఈ తిరువూరు నడిగడ్డపై ఉంటూ తిరువూరు ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్నాను కానీ మీరు తిరువూరు గడ్డపై పుట్టి తిరువూరులో ఉంటూ తిరువూరు పేద ప్రజలకు చందవలసిన నిధులను మీరు కొల్లగొడుతున్నారని ఈ సందర్భంగా మెహర్ బాబా ఆరోపించారు!

## మానవ హక్కులను ఆశ్రయించిన తోళ్ల బజార్ కు చెందిన బాధితుడు కంభం వెంకటరమణ

మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,మే.21







మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ని ఆశ్రయించిన తిరువూరు తోళ్ల బజార్ 17, వార్డుకు చెందిన కంభం వెంకటరమణ.

కంభం వెంకటరమణ మిత్రుల ఆస్తి 12.సెంట్లు భూమిని వెంకటరమణ చెల్లెలు తమ్ముడుకు పంపిన పిదప వెంకటరమణా కు నాలుగు సెంట్లు భూమి రాగా గత కాలంలోనే భర్తను వదిలేసి న భార్య విజయలక్ష్మి తండ్రిని వదిలేసిన హరినాగ వరప్రసాద్ మరల ఆ భూమి కోసం వెంకటరమణ డ్రామా పకీలో హక్కున చేర్చుకుని మూడు రోజుల లో రెండు ముందు కోటర్ సీసాలు ఒక జత బట్టలతో లొంగదీసుకుని ఇతనికి వచ్చిన 4 సెంట్లు,భూమిని భార్య కొడుకులు పేరు బాయ్ రిజిస్ట్రేషన్ చేపించుకొని నన్ను రోడ్డును పడవేశారు అని మానవ హక్కుల నేతలతో వాపోయారు

గతంలో నన్ను కొట్టి రోడ్డు కిడ్చారని నా భార్య వద్దు అనుకుని తన పుట్టిల్లు అయిన కోదాడ దగ్గర గ్రామంలో ఉంటుందని బాధితుడు వాపోయారు.

ముందు రోజుల్ని దృష్టిలో పెట్టుకొని నన్ను చూసేవారు ఎవరూ లేరని వీళ్లు మోసం ప్రకారం పక్కా ప్లాన్ తో మందు పోపించి నా మైండ్ సరిగ్గా లేని సమయంలో తీసుకువెళ్లి డిస్టెన్స్ చేయించుకున్నారని.

నా బ్రతుకుతెరువుకు కొరకు మరల

ఆ భూమిని రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే

నా భవిష్యత్తు కొరకు నా భార్య కుమారుడు రెండు సెంట్లు భూమి నైనా లేక ఒక 20,లక్షల రూపాయలు డబ్బు పరంగా అయినా ఇప్పించి నా భవిష్యత్తును కాపాడాలని.

మానవ హక్కులను ఆశ్రయించి ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు.

త్వరలోనే సబ్ రిజిస్టర్ వారిని కలిసి బాధితుడు సమస్యను వివరించి న తరువాత బాధితుడు కు న్యాయం జరిగేలా చూస్తానని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా తెలిపారు.

## తెలంగాణలో తొలిసారి.. ఘనంగా సరస్వతీ నది అంత్య పుష్కరాలు

సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్



1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు.

పుష్కర విశిష్టత..

ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# హరిత వనాలకు బీజం ఇక్కడే..!

## యానాంలో మడ మొక్కల పెంపకం

యానాంలోని డరియాలతిప్ప మూడో నంబరు దీవిలో అటవీ, వన్యమృగ సంరక్షణశాఖ చేపట్టిన మడ మొక్కల పెంపకం నర్సరీ సత్ఫలితాలస్తోంది.



తెల్లమడ మొక్కలు పరిశీలిస్తున్న అధికారులు, సిబ్బంది

కోరొంగ అభయారణ్యంలో భాగంగా ఉన్న ఈ ప్రాంతంలో మొక్కల పెంపకం చురుగ్గా సాగుతోంది. గోదావరి చప్పనీరు, సముద్రం ఉప్పునీరు కలగలిసి ఉండటంతో పండల రకాల మత్స్యజాతులు సంతానోత్పత్తికి వస్తుంటాయి. బురద మట్టితో భిన్నమైన వాతావరణం ఉండే ఇక్కడ మడ అడవులు ఏపుగా పెరుగుతుంటాయి.



### పుదుచ్చేరికి ఎగుమతి


2024లో 16 మంది పారుగు సేల సిబ్బంది, నలుగురు మబ్రూవ్ ఉద్యోగులతో మడ నర్సరీ పెంపకం ప్రారంభించాం. వారికి విశాఖపట్నంలో మడ మొక్కల పెంపకంపై శిక్షణ ఇచ్చాం. తెల్ల, నల్ల మడ, టిల్ల, పొన్న, కంద్రిగ, చేదిగ రకాల మొక్కల విత్తనాలు అడవి నుంచి బోట్లలో సేకరించి తెచ్చి మొక్కలు పెంచుతున్నాం. పుదుచ్చేరిలోని చున్నంబార్ బీచ్ తీరంలో మడ అడవి పెంపకం కోసం రెండు లక్షల మొక్కలు ఎగుమతి చేశాం.



### ఇదే లక్ష్యం

- తీరప్రాంతాల కోత, ముంపు నివారణ చర్యల్లో భాగంగా మిష్టి(మానేగ్రూవ్ ఇనిషియేటివ్ ఫర్ షోర్‌లైన్ హేబిటేట్స్, టేనెబుల్ ఇనెకం)ను చేపట్టారు.
- దేశవ్యాప్తంగా 540 కిలోమీటర్ల విస్తీగంలో మడ అడవులను విస్తరింపచేయాలనే భారీ లక్ష్యంతో ఈ పథకం మొదలైంది.
- యానాం తీర ప్రాంతంలో పాత లెక్కల ప్రకారం 700 హెక్టార్ల విస్తీర్ణంలో మడ అడవులు ఉండేవి.
- వీటి సంఖ్య ప్రస్తుతం పదోంతుకు తగ్గిపోయింది.
- ఆ స్థానంలో మడ అడవుల పెంపకానికి అనువైన చెట్ల జాతుల విత్తనాలు తయారీ ఇక్కడ చేపట్టారు.
- మూడో నంబరు దీవిలోని చెక్కల వంతెనకు వెళ్లే మార్గంలో సుమారు 1000 మీటర్ల స్థలంలో మడ అడవుల నర్సరీని అటవీ, వన్యమృగ సంరక్షణశాఖ రెండేళ్ల నుంచి నిర్వహిస్తోంది.

### పొన్న మొక్కలు



పుదుచ్చేరి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అరుల్‌రాజ్ పర్యవేక్షణలో మొక్కల పెంపకం జరుగుతోంది.



Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com